మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట



# కుటుంబ పార్టీలకు స్వస్తి చెప్పండి..!

- రాష్ట్రంలో కారు స్టీరింగ్ పరాయి చేతిలో ఉంది..
- తెలంగాణలో సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులతో జలదోపిడి చేస్తున్నారు..
- రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు..
- తొమ్మిదేళ్లలో తెలంగాణకు 9లక్షల కోట్లతో అభివృద్ధి పనులు..
- తెలంగాణలోని ములుగు జిల్లాలో రు.900కోట్లతో గిరిజన విశ్వవిద్యాలయం..
- నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు..
- తెలంగాణకు ప్రధాని మోడీ వరాల జల్లు..
- పాలమూరు ప్రజాగర్జన పేరిట భూత్పూర్ బహిరంగసభలో ప్రధాని నరేంద్ర మోడీ


పాలమూరు ప్రజాగర్జన బహిరంగసభలో ప్రధాని నరేంద్ర మోడీ

**భూత్పూర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందని,కుటుంబ పార్టీలకు స్వస్తి పలకాల్సిన అవసరమేర్పడిందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. తెలంగాణలో కారు స్టీరింగ్ పరాయి చేతిలో ఉందని,పరాయి స్టీరింగ్ చెప్పు చేతల్లో కేసీఆర్ ప్రభుత్వం నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు.తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ పాలనతో విసిగి మార్పును కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా పనిచేస్తోందని, తెలంగాణలో ఖఫ్ ద ఫామిలి,బై ద ఫామిలి,పార్ ద ఫామిలీగ అన్నట్లుగా కేసీఆర్ పాలన సాగుతోందని ప్రధాని మోడీ విమర్శించారు.విజయ్ సంకల్ప్ యాత్ర పేరిట పాలమూరు ప్రజాగర్జనను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు.ప్రధాని మోడీ ప్రసంగాన్ని బీజేపీ రాజ్యసభ సభ్యుడు,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలుగులో అనువదించారు.ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో తెలంగాణకు 9లక్షల కోట్ల నిధులతో పలు అభివృద్ధి పథకాలు,కార్యక్రమాలను ప్రారంభించినట్లు చెప్పారు.తెలంగాణలో రైతులు అత్యధికంగా పసుపును ఉత్పత్తి చేస్తున్నారని,పసుపు రైతులు గత కొన్నేళ్లుగా తమకు బోర్డునేర్పాటు చేయాలని,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆందోళనలు చేస్తునే ఉన్నారని,కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు రైతుల ఆవేదన,ఆందోళనను అర్థం చేసుకుని తెలంగాణలోని నిజామాబాద్‌లో నేష్నల్ టర్మరిక్ బోర్డ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.తెలంగాణలో ఆదివాసీ దేవతలైన సమ్మక్క-సారమ్మలను ఆదర్శంగా తీసుకుని వీరి పేరిట ములుగులో రు.900కోట్లతో సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మోడీ ప్రకటించారు.ఆదివారం తెలంగాణలో ప్రధాని రు.13వేల 500కోట్లతో పలు అభివృద్ధి పథకాలు,నారాయణపేట జిల్లా మీదుగా జెక్లేర్-కృష్ణకు రు. 500కోట్లతో కొత్త రైలును పర్చువల్ పద్ధతిన ప్రధాని కృష్ణలో ప్రారంభించారు.՛՛నా కుటుంబ సభ్యులారా՛՛ అంటూ ఆద్యంతం ప్రదాని ప్రసంగం సాగింది.

తెలంగాణ ప్రజలు ము ఖ్యంగా తెలంగాణ ప్రజలు తనపట్ల ఇంత ఆదరాభిమానం చూపుతున్నందున తాను తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా పాల మూరు ముద్దుబిడ్డలకు ప్రణమిల్లుతున్నానని ప్రధాని హర్షధ్వా నాల మధ్య ప్రసంగించారు.దేశంలో తెలంగాణ కేంద్ర బిందువు కానున్నదని ప్రధాని పేర్కొన్నారు.ఖమ్మం-వరంగల్,ఖమ్మం- విజయవాడ, ఖమ్మం-సూర్యాపేటలకు నాలుగు లైన్ల జాతీయ రోడ్లను అనుసంధానం చేస్తు కారిడార్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర ప్రాంతాల ప్రజలు వ్యాపార లావాదేవీలు,యువతకు ఉద్యోగావకాశాలు,రాకపోక లకు సులువుగా ఉండి తెలంగాణలోని హైదరాబాద్‌కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని ప్రధాని మోడీ అన్నారు.హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో పలు భవనాలకు శంకుస్థాపనలు చేసినట్లు చెప్పారు.క్రిష్ణపట్నం నుంచి హైదరాబాద్ వరకు మల్టి ప్రాడక్ట్ పైప్‌లైన్,హసన్-చర్లపల్లి వరకు ఎల్‌పిజీ పైప్‌లైన్‌ను ప్రారంభించినట్లు ప్రధాని పేర్కొన్నారు.మోడీని నమ్ముకుని దేశప్రజలు,తెలంగాణ ప్రజలు ఉన్నారని,నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తానని ప్రధాని మోడీ చెప్పారు. మోడీ చెప్పిందే చేస్తారని తెలంగాణ ప్రజలకు పూర్తి విశ్వాసముందని అన్నారు.తెలంగాణలో బీజేపీ పట్ల విష ప్రచారం జరుగుతోందని దీన్ని నమ్మకూడదని,వారి స్వప్రయోజనాల కోసం రాష్ట్ర పాలకులు విభిన్న వేషాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పాలమూరు గర్జన ద్వారా భూత్పూర్ బహిరంగ సభలో జనస్కైలాబ్ కన్పిస్తోందని మోడీ ఆనందరం వ్యక్తం చేశారు.పాలమూరు ప్రజలు తనపట్ల చూపుతున్న ఆదరాభిమానాలకు సర్వదా కృతజ్ఞతలు తెల్పుతున్నానని అన్నారు.

**కేసీఆర్ ఓ దౌర్భాగ్యపు సీఎం :**
**కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో కేసీఆర్‌లాంటి దౌర్భాగ్యపు సీఎం దేశంలో ఏ రాష్ట్రంలోను లేదని ప్రధాని బహిరంగసభకు అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు.ప్రధాని హోదాలో నరేంద్ర మోడీ తెలంగాణలో అభివృద్ది సంక్షేమ పథకాలు ప్రాంరభించేందుకు వస్తే సీఎం హోదాలో ఎన్నడూ హాజరుకాలేదని,ఇంత నిర్లక్ష్యపు, తీరికలేని ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదని ఎద్దేవా చేశారు.దేశంలో బీజేపేతర పాలిత రాష్ట్రాలలో సీఎంలు బీజేపీని సిద్దాంతపరంగా వ్యతిరేకిస్తు,సిద్దాంతపరమైన రాజకీయ ఎదుర్కొంటూ అభివృద్ధి కోసం ప్రధానితో కలిసికట్టుగా నడిచివస్తున్నారని,తెలంగాణలో మాత్రం సీఎం కేసీఆర్ ప్రధాని పాల్గొనే ఏ అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవాలకు హాజరుకాలేదని,ఇది ఆయన అహంకారం,తీరిక,ఓపికలేని తనానికి నిదర్శనమని పేర్కొ న్నారు.సీఎం తన పాలనను ఫాం హౌస్‌కే పరిమితం చేశారని విమర్శించారు.సీఎం కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నా చేతలు మాత్రం ప్రగతిభవన్ దాటడంలేదని విమర్శించారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అక్కర్లేదని,తాను,తన కుటుంబం,తన కొడుకు బాగుపడితే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.దేశ:ంలో 34వందే భారత్ రైళ్లు ప్రారంభమైతే ఒక్క తెలంగాణలో 3వందే భారత్ రైళ్లను ప్రధాని ప్రారంభించారని,ప్రారంభోత్సవానికి సీఎం డుమ్మా కొట్టారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని అన్నారు.ఇలాంటి కుటుంబ పార్టీలు,కుంభకోణాల పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి,మచ్చలేని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీకే తమ సంపూర్ణ మద్దతు పలకాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ,జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డిలు ప్రసంగించగా కరీంనగర్ ఎంపి,బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్,ఎమ్మెల్యే,పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్,బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టీ ఆచారి,రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,ఎగ్గని నర్సింహులు, అరవిందకుమార్,శాంతకుమార్,బండారు శృతి,నాగూరావు నామాజీ, పాలమూరు జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాలమూరు ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రధాని బహిరంగసభకు ఊహించని రీతిలో ప్రజలు,అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.సభ అనంతరం కిలోమీటర్ల మేర రోడ్లపై జనసందోహం కన్పించింది.





## రేపు బర్డ్స్ ఎన్‌క్లోజర్, జంగిల్ సఫారీ ప్రారంభం..

### దేశంలోనే అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం
### పాలమూరు ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం చేస్తాం
### కమ్మసంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

**మహబూబ్‌నగర్‌బ్యూరో,అక్టోబరు 01 ప్రభాతవార్త :** వేలాది రకాల పక్షుల సమాహారంగా తీర్చిది ద్దుతున్న బర్డ్స్ ఎన్‌క్లోజర్, 26 వేల ఎకరాల్లో జంగిల్ సఫారీని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కు మార్‌తో కలిసి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దేశంలోనే అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుగొండ, ఎస్‌వీఎస్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న నిర్మల్ కన్వెన్షన్‌లో కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళ నానికి మంత్రి సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారిని కమ్మసంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని బీడు భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు.బర్డ్స్ ఎన్‌క్లోజర్,జంగిల్ సఫారీ ద్వారా మన మహబూబ్‌నగర్ పేరు మార్మోగుతుందన్నారు. అమరరాజా పరిశ్రమ లిథియం గిగా పరిశ్రమకు ఎపిలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిసి ఏం ప్రయత్నించి కెటిఆర్ ద్వారా ఈప్రాంతానికి తీసుకువచ్చామన్నారు.అందుకే వారికి 400ల ఎకరాల ఐటి కారిడార్‌లో 250 ఎకరాలు అందించామని తెలిపారు. ఈ ప్రాంతంలోని 10వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నందుకు గల్లాకుటుంబానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఒకప్పుడు భవిష్యత్తులో భూముల ధరలు ఊహించని విధంగా పెరుగుతాయన్నారు. కమ్మసంఘం కమ్యూనిటి హాల్‌కోసం తిరుమలహిల్స్‌లో స్థలం కేటాయిస్తూ వారికి ప్రొసీడింగ్స్ అందజేశారు. కమ్మసంఘం నాయకులు రమణయ్య, కొండయ్య, సుబ్బయ్య, మాల్యాద్రి, నారాయణరావు, బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోటరత్నం, సాయిలీల, పుష్ప, నళిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాం:మంత్రి నిరంజన్‌రెడ్డి


మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి క్రైం,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రణాళిక బద్దంగా అభివృద్దిని ముందుకు తీసుకువెల్లుతున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్లాటినంహైట్స్‌లో వనపర్తి నివాసులు దాదాపుగా 2500 మందితో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పల్లెల నుండి పట్టణాలకు వలసలు ఆగి...నేడు పట్టణాల నుండి పల్లెలకు వస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ వారంతా తెలంగాణ వచ్చిన తరువాత గ్రామాల్లో వచ్చిన మార్పులను గుర్తించాలని కోరారు.తాగునీటికి లేక తల్లడిల్లిన స్థితి నుండి ఇంటింటికి నల్లా నీటితో పాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.మెడికల్,ఇంజనీరింగ్,మత్స్య,నర్సింగ్ కళాశాలలు ఏర్పాటయ్యాయని చెప్పారు.మెడికల్ కళాశాలకు అనుబందంగా 600 పడకల ఆసుపత్రి రూపుదిద్దుకుంటున్నదని వివరించారు.విద్య,వైద్యం,కరంటు,రవాణ,వ్యవసాయం,ఉపాధి రంగాలు అన్నింటిలో అగ్రస్థానంలో నిలిచామని ప్రతిఘటించారు.ఆసరా ఫించన్లతో గ్రామాల్లో ఉన్న వృద్దులు,వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు,వృత్తి కార్మికులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.పనిచేస్తున్న ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగించేలా కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని వస్తాడు పోతాడు కాని చేసేదేమి ఉండదు..

### ఆయనకు ఈ ప్రాంతం అంటేనే ద్వేషం.. మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్


చెక్కులను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 01 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి మోడీ మహబూబ్‌నగర్‌కు వస్తాడు పోతాడు కానీ ఈ ప్రాంతానికి చేసేది మాత్రం ఏమి ఉండదని, ఆయనకు ఈ ప్రాంతం అంటేనే ద్వేషమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా హామీఇచ్చి ముచ్చటగా మూడుసార్లు మోసం చేశారని మళ్లీ ఈ ప్రాంత ప్రజలను వంచించేందుకు ఆయన మరోసారి వస్తున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో బిసి వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వందశాతం సబ్సిడిపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1లక్ష సాయానికి సంబంధించిన చెక్కులను 11 మంది లబ్దిదారులకు, మైనార్టీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వందశాతం సబ్సిడిపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 1 లక్ష సాయానికి సంబంధించిన చెక్కులను 23 మంది లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల్లోని పేద ప్రజలందరికి వివిధ పథకాల ద్వారా తమ ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. బిసి ప్రధాన మంత్రి అయినా బిసిలకు మోడీ చేసిందేమి లేదని తెలిపారు. తాము నిత్యం ప్రజలమధ్య ఉంటూ వారి అభివృద్ధి సంక్షేమం కోసం కష్టపడుతున్నామని కానీ ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల మధ్యకు వస్తూ కులం మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లను కొల్లగొట్టేందుకు బిజెపి నేతలు - మిగతా4లో..

## కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోంది....

### -రూ.100 కోట్లతో కల్వకుర్తిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు -రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు


పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి


సమావేశానికి హాజరైన ప్రజానీకం

**కల్వకుర్తి,అక్టోబర్01 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో రూ.100 కోట్ల నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. పీఏసీఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి సైతం సభాస్థలి వద్ద శిలాఫలకం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్వకుర్తి రూపు రేఖలు మారాయన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ప్యాకేజీ 29కు రూ.560కోట్లు మంజూరు చేసి పూర్తి చేస్తే నేడు 70వేల ఎకరాలకు సాగునీరు పారుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేసి నియోజకవర్గంలో 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. రూ. 35కోట్ల అంచనా వ్యయంతో ఆమనగల్లులో 50 పడకల ఆసుపత్రి, కల్వకుర్తిలోని 50 ఎదకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిని అంగ్రేడ్ చేసే విధంగా శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. కల్వకుర్తిలో తాగునీటికి మిషన్ భగీరథ పనులకు రూ.35.28కోట్లు, ఆధునీక దోబీ ఘాట్‌కు రూ.2కోట్లు,మున్సిపల్ కార్యాలయంలో పార్క్ అభివృద్ధికి రూ.2కోట్లు వెచ్చించే విధంగా శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. వైద్య పరంగా ప్రతి గ్రామంలో పల్లె దవాఖానాలు, పట్టణాల్లో బస్తీ దవాఖానాలు, రాష్ట్రంలో నలు దిక్కుల్లో 4 సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులో నెలకొల్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు, గిట్టుబాటు ధరతో ధాన్యం కొనుగోలు చేయడం, ఎరువుల కొరత లేకుండా గ్రామాలకు పంపించడం జరిగిందని తెలిపారు. రైతు చనిపోతే రూ.5లక్షల రైతు భీమా డబ్బును రైతు కుటుంబ సభ్యుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కల్వకుర్తి అభివృద్ధికి కేటీఆర్‌తో మాట్లాడి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో రూ.100కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులకు నేడు శంకు స్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసుకోవడమైం దన్నారు. నాలుగు జాతీయ రహదారులు కలిగిన ప్రాంతం కల్వకుర్తి అని, దీనిని మరింత అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాజెక్టు పూర్తి చేయడంలో మంత్రి హరీష్‌రావు విశేషంగా కృషి చేశారని, దగ్గరుండి పనులు చేయించారని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసిందని, రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతుకు ముందు కల్వకుర్తిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

### కల్వకుర్తిలో కంగుతిన్న కార్..!

## పలుచబడుతున్న బీఆర్ఎస్...

- ఉద్యమ కారులకు దక్కని గౌరవం....
- ఎమ్మెల్సీ కసిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా...
- టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీ, జెడ్పీ వైస్ చైర్మన్‌ల భేటి...
- త్వరలో హస్తం చెంతకు...


రేవంత్‌రెడ్డితో భేటి అయిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు

**కల్వకుర్తి, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**కల్వకుర్తి ప్రాంతం ఉద్యమలకు ఊపిరి పోసి ఉవ్వెత్తున ఎగిసిపడుతూ పట్టు సాధించే వంకు జనకని ఈ ప్రాంత ప్రజట పట్టుదల. కల్వకుర్తి ప్రాంతం రాష్ట్ర రాజకీయాలను తారుమారు చేసే పట్టుదల కల్పించిన ప్రాంతం. గతంలో నందమూరి తారక రామారావును మట్టి కరిపించి ఈ ప్రాంత ప్రజలు అనుకున్న వ్యక్తిని గెలిపించిన ధీరత్వం కలిగిన కల్వకుర్తి ప్రజలు. అలాంటిది మలిదశ తెలంగాణ ఉద్యమంలో అన్ని తానై కల్వకుర్తి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ఉవ్వెత్తున ఎగిసిపడేలా పల్లె పల్లెన తెలంగాణ నానుడిని వినిపించి స్వరాష్ట్రమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు నడిచిన అనాటి ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకున్న పాపన పోలేదు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను నట్టేట ముంచి తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులపై దాడులు చేసి కేసులు పెట్టి నానా హిం సలకు గురి చేసిన పాలకులకు ప్రాధాన్యత కల్పించి తెలంగాణ ఉద్యమ ద్రోహులకు సముచిత స్థానం కల్పించడంతో తెలంగాణ ఉద్యమకారులు అవమానం తట్టుకోలేక పార్టీని వీడాల్సిన సందర్భాలు నెలకొంటున్నాయి. ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను విస్మరించిన పార్టీలకు పుట్టగతులుండవనే ఆలోచనతో ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలకారణమైన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉద్యమకారులు జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు త్వరలో హస్తం గూటికి చేరనున్నారు.


సీఎం కేసీఆర్‌కు పంపిన రాజీనామా లేఖలు

**ఎమ్మెల్సీ కసిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా...**

బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ఆదివారం రాజీనామా చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తమ రాజీనామా లేఖలను పంపించారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్న తరుణంలో తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో కల్వకుర్తి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మరోసారి అవకాశం కల్పించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కసిరెడ్డి నారాయణరెడ్డి మధ్య విభేదాలు తలెత్తాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి - మిగతా4లో..

### 70 ఏళ్లలో తాగునీళ్లే ఇవ్వలే..9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో..

## ప్రతి ఇంటికి మంచినీళ్లు..!

### నేటి తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం
### యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
### సిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యలో ఉచిత లైసెన్స్ పంపిణీ
### కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


కుచ్చరకల్‌లో సబ్‌సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,అక్టోబరు 01 ప్రభాతవార్త :** 70 ఏళ్ల పాలించిన ప్రభుత్వాలు కనీసం తాగునీరు ఇవ్వలేదని, గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని యువత గమనించి నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. జడ్చర్ల నుండి చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ సిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) కాపీల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారాయని కానీ ప్రజల బాగోగుల గురించి అభివృద్ధి గురించి సంక్షేమం గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. అన్ని రకాల వనరులు ఉన్నా కూడా వాటిని సద్వినియోగపరచుకోలేదన్నారు. కనీస వసతులైన కరెంటు, తాగునీరు, రోడ్డువసతి లేక దుర్భర జీవితం గడిపేవాళ్లని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్లలో సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలు అమలు చేసి నేడు దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. యువకులు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, రాజకీయ పరిస్థితులపై చర్చ జరపాలని మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఎక్సెల్‌లో నియోజకవర్గంలో సుమారు 8 వేల వరకు లైసెన్స్ కోసం దరఖాస్తులు అందాయని అర్హులైన ప్రతి ఒక్కరికి లైసెన్స్ అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ నేర్చుకుని లైసెన్స్ పొంది ట్రాఫిక్ నిబంధనలు - మిగతా4లో..

## వృత్తి నైపుణ్యతపై శిక్షణ సమావేశం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** పరుగులు పెట్టే మానవ ప్రపంచానికి ఎప్పుడూ తొందరే. ఎంతటి విద్యావంతులు అయినా నైపుణ్యం ముఖ్యం. విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వార స్వాగత ఖాయం. తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46కోర్సుల్లో యాప్‌ద్వారా ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి నాగర్‌కర్నూల్‌లోని సాయిగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారంలో జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ మరియు రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోఆర్డినేటర్ యూ.నాగేశ్వర్‌రావు పాల్గొని విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థులకు సూచిస్తూ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడ్స్ ఎండీ సాధిక్, జి.సూరిబాబుతో పాటు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ...

**- గడప గడపకు కాంగ్రెస్ డిక్లరేషన్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ యువత, ప్రజల అభివృద్ధి కోసం వరంగల్, హైదరాబాద్, చేవేళ్ల డిక్లరేషన్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిరమైన పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయ కులు డాక్టర్ రాజేష రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాడూర్ మండలం గుట్టలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలు సస్యశ్యామలంగా, ప్రశాంత వాతావరణం నెలకొందని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అశాంతితో మెలుగుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అబ్జర్వర్ సునిత, రాజ్‌దీప్, పీసీసీ సభ్యులు వల్లభరెడ్డి, తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర శ్రీనివాస్‌రెడ్డి, పోలే భాస్కర్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేకు లంబోదరిని లడ్డు అందజేత..

**వీపనగండ్ల,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండలం రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంతమల్ల యాదవ్,యువ నాయకులు శివ యాదవ్ 12 రోజులపాటు గణేశునిరి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి,అదేవిధంగా గణేశుని విగ్రహాలు ఇప్పించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి గణేష్ యొక్క లడ్డును కొల్లాపూర్ ఎమ్మెల్యే బీర హర్షవర్దన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ఎమ్మెల్యే ఆయురారోగ్యలతో ప్రజల యొక్క ప్రేమ అభిమానం ఇలానే ఉండాలని భగవంతుని కోరుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగినేని అభిలాష్ రావు పాల్గొన్నారు.



## కెటిదొడ్డి మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

**కెటిదొడ్డి, అక్టోబరు 01 ప్రభాతవార్త :** కాలురు తిమ్మమన్‌దొడ్డి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గం.లకు స్వచ్ఛత హి సేవలో భాగంగా ఏక్‌దిన్ ఏక్ గంట కార్యక్రమం కింద గ్రామంలో శ్రమదానం చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రం, అలాగే గ్రామంలోని వీధుల గుండా శ్రమదాన కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధనయం పాటించాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని వీరేష్, ఎంపిటిసి భీమన్న, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శి రంగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న , అంగన్‌వాడి టీచర్లు, ఆసియా సుల్తాన్, ఈరమ్మ, అనిత, నాయకులు కె. విష్ణుచిత్తుడు, ఆర్. వీరన్న, వీరేష్, పంచాయతీ కార్మికు లు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్

**చీపురుపట్టి రోడ్లను శుభ్రం చేసిన మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్**

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గం.లకు స్వచ్ఛత హి సేవలో భాగంగా ఏక్‌దిన్ ఏక్ గంట కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు శేరెల్లివీధి, పలు ప్రాంతాల్లో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ శ్రమదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో చుట్టు పక్కల పరిసర ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు, కార్మికులతో కలిసి పిచ్చి మొక్కలు, కంపచెట్లు, చెత్తాచెదారం తీసేసి రోడ్లను శుభ్రంచేసి వీధుల గుండా శ్రమదానం చేసి చట్టు పక్కల పరిసరాలను శుభ్రం చేశారు. ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులను కోరారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, వినోద్ టైలర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ హనీఫ్, సీనియర్ నాయకులు జహీర్ అహ్మద్, ఆరిఫ్, భాస్కర్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



## గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు

**-నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య**

**వంగూరు, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్‌లో నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన గణనాథుల వద్ద అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుల నిర్వాహకులు క్యామ మల్లయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గణేష్ యూత్, కింగ్స్ యూత్, పీఎస్‌డీ యూత్, స్టాలిన్ నగర్ యూత్‌ల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథులను దర్శించుకొని అన్నదాన కార్యక్రమాలకు ఒక్కో బృందానికి రూ.10వేల చొప్పున విరాళాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావంతో నిర్వ హించిన దైవ కార్యక్రమాలతో ఎంతో పుణ్యం కలుగుతుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపే ట తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ఆశీస్సులు అందించాలని, విఘ్నేశ్వరుడిని వేడుకున్నామని ఆయన తెలిపారు.



## వృద్ధులను విమర్శిస్తే కఠిన చర్యలు తప్పవు...

**- కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను - ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం**

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** వృద్ధులను వేధించిన, తల్లిదండ్రుల ఆస్తులు తీసుకొని ఇబ్బందులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను హెచ్చ రించారు. వృద్ధులను ఆదరిస్తూ గౌరవించాలని ఆయన సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో సీడీపీఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, ఎంపీపీ సామ మనోహర, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలయ్య, కార్యదర్శి ఆంజనేయులు, పీబీఎస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటయ్యలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీను మాట్లాడుతూ తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమం 2007 చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. వయోవృద్ధుల చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పీబీఎస్ వృద్ధాశ్రమంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు వెంకటయ్య వృద్ధులతో కేక్ కట్ చేయించారు. వృద్ధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి దుప్పట్లు, బట్టలను పంపిణీ చేశారు.



# కెసిఆర్ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మా బలగం..

**ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి సారథ్యంలో పుల్గర్ చర్ల అభివృద్ధి**

**వీపనగండ్ల,అక్టోబర్2,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని పుల్గర్ చర్ల గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మా గ్రామం పుల్గర్ చర్ల ఎంతో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.వారు విలేకరులను ప్రత్యక్షంగా వెంట తీసుకెళ్లి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూపిస్తూ వివరించడం జరిగింది. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ బీమా కాలువను పట్టించుకోకపోవడం వల్ల పంట పొలాలు ఎండిపోయాయని ఈ సమస్యను ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి కి చెప్పిన వంటనే హిటాచితో సిక్సర్ మైనర్ బీమా కాలువ పది కిలోమీటర్ల మేర పూడిక తీసివేత వనులు ప్రారంభించడం వలన బుసిరెడ్డిపల్లి,నాగవరం,శ్రీరంగాపురం,రంగవరం,పుల్గర్ చర్ల గ్రామాల రైతులకు ఐదు వేల ఎకరాల వరకు వ్యవసాయం సాగు చేయడానికి ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ కాలువ పూడికతీత వలన పుల్గర్ చర్ల గ్రామ రైతులు 1200 ఎకరాల భూమిని పల్లి,మినుములు,పెసర్లు,వరి వంటి పంటలుసాగు చేయొచ్చని,అదే విధంగా ఈ కాలువ నుండి నీళ్ల చెరువుకు వదలడం వలన చెరువు కింద రెండు వందల ఎకరాల వ్యవసాయ సాగు చేస్తున్నారని ఇది రైతులకు ఎంతో మేలు చేసిన రైతు బిడ్డగా ఎమ్మెల్యేను కొనియాడారు.గత ప్రభుత్వం 50 సంవత్సరాల నుండి పుల్గర్ చర్ల గ్రామానికి రోడ్డు సరిగా వేయలేకపోయారని కానీ మా ఎమ్మెల్యే ను మా గ్రామానికి రోడ్డు సరిగా లేదని వెళ్లడానికి ఎదురెదురుగా వాహనాలు వస్తే వెళ్లడానికి కూడా వీలు లేకుండా రోడ్లతో చాలా ఇబ్బంది పడుతున్నామని అడిగిన వెంటనే 24 ఫీట్ల రోడ్డు ఇరువైపులా 5 ఫీట్లు డ్రైనేజీ,3 ఫీట్లు కరెంటు స్తంభాల కోసం రోడ్డు విస్తరణ చేస్తున్నామని అడిగిన వెంటనే రోడ్డు విస్తరణకు ఐదు కోట్ల విడుదల చేయించారని,ఇంకా రోడ్డు విస్తరణకు రెండున్నర కోట్ల టెండర్ పిలిచారని, రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ పనుల కోసం 90 లక్షలు విడుదల చేశారని ఈ సందర్భంగా అన్నారు.అదేవిధంగా మా గ్రామం నుండి శ్రీరంగాపురం సిసి రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు వేస్తున్నామని తెలియజేశారు.అదేవిధంగా ఇప్పటివరకు 19 మంది రైతులకు రైతు భీమా,320 మంది కి ఫించన్లు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,నిరుపేదలు వైద్యం చేయించుకోవడానికి సిఎంఆర్ఎఫ్: చెక్కులు,కెసిఆర్ కిట్,ఇలాంటీ ఎన్నోసంక్షేమ పథకాలు ఒక బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా బీరం హర్షవర్దన్ రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ,గ్రామ రైతు బంధు సంఘం అధ్యక్షుడు కోదండ యాదవ్,గ్రామ వార్డు మెంబర్స్ నరేష్ యాదవ్,బాలస్వామి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, గాలెన్న,బి భాస్కర్ రెడ్డి,బత్తుల నరసింహ,గణేష్ యాదవ్,సుభాన్,జానకి రాముడు,బోజ్జన్న తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



భీమా మైనరి కాలువలో పూడికి తీసిన దృశ్యం



పూడికి తీసిని తర్వాత పంట పొలాలకు నీళ్లు వదిలిన దృశ్యం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎద్దుల సురేందర్ రెడ్డి

# అచ్చంపేటలో స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహణ..!

**- పారిశుద్ధ కార్మికులకు సన్మానం...- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట,అక్టోబర్ 01 ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులకు వందనాలు తెలియజేస్తూ పట్టణాన్ని అన్ని విధాలుగా పరిశుభ్ర పరుస్తూ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికుల రుణం తీర్చుకునేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షన్ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులతో కలిసి పట్టణంలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతానికి చెందిన రాజు వ్యక్తిగత స్వచ్ఛత భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొని మొదటి స్థానం దక్కించుకోవడం గర్వకారణమన్నారు. నల్లమల్ల ప్రాంతంలో జన్మించి దేశ స్థాయిలో మొదటి స్థానం సంపాదించిన రాజును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. భారతదేశంలో అచ్చంపేటఖ్యాతిని తెలియజేసిన సందర్భంగా రాజును ప్రత్యేకంగా అభినందించారు.ప్రజలందరు పరిశుభ్రతపై అవగాహన కలిగిండాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే గ్రామం,పట్టణం,నగరాల్లో స్వచ్ఛతలో మొదటిస్థానంలో నిలుస్తాయని ఆమె తెలిపారు. మీ అందరి పనితీరుపై, మీపైన గౌరవంఉందని, కరోన వంటి సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. అచ్చంపేట ప్రజలకు ప్రాణహాని జరగకుండా ఎల్లవేళలా విధినిర్వహణలో ఉండి సేవలందించారని గుర్తుచేశారు.అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నర్సింహ్మాగౌడ్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# నేడు సత్యమేవ జయతే పాదయాత్ర విజయవంతం చేయండి



**వీపనగండ్ల,అక్టోబర్2,ప్రభాతవార్త:** అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని వీపనగండ్ల మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సత్యమేవ జయతే పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించింది.ప్రతి మండల స్థాయిలో సోమవారం గాంధీ జయంతి రోజున శాంతికి చిహ్నమైన తెలుపు వస్త్రాలు ధరించి అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీజీ విగ్రహం వరకు ఈ పాదయాత్ర ఉంటుంది.మండల,గ్రామ స్థాయి నాయకులతో పాటు పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొంటారు మళ్లి తెలియజేశారు.సత్యమే ఎప్పటికీ గెలుస్తుంది నిలుస్తుంది అని ఆవరణలో నిరూపించిన గాంధీజీ సిద్ధాంతాన్ని ఎల్లవేళలా అనుసరిస్తూ కాంగ్రెస్ ఎపార్టీ దేశాన్ని నిర్మించింది.సత్యం పైనే నిలబడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.కానీ ఇచ్చిన తెలంగాణను అసత్యం,అబద్దాలతో,అచరణలో సాధ్యం కాని హామీలతో ప్రజలను నమ్మించి అప్పటి టీఆర్ఎస్,ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.దళిత ముఖ్యమంత్రి,దళిత బంధు,డబుల్ బెడ్రూం ఇండ్లు,దళితులకు మూడు ఎకరాల భూమి,అమరుల కుటుంబాలకు పదవులు,ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి..ఇలా ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ మోసపూరిత పాలన సాగిస్తున్నారు.ముఖ్యమంత్రి అసత్యపూరితమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని ఈ సత్యమేవ జయతే పాదయాత్ర చేయడం జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఆటుపోట్లు ఎదురైపా సత్యం వైపు నిలబడి దేశానికి చేసిన సేవలు,త్యాగాలను ప్రజలకు తెలియజేస్తూ,అసత్య పాలన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిని,ఇచ్చిన హామాలను అమలు చేయడంలో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ విధానాలను ప్రజలకు తెలియజేయాలనేదే ఈ పాదయాద్ర ముఖ్య ఉద్దేశ్యం,సత్యం యొక్క విలువను,సత్యం వైపు నిలబడటంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను కార్యకర్లకు,ప్రజలకు తెలియజేయడం కోసం పాదయాత్ర చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పివి మోహన్,ఏఐసీసీ పార్లమెంట్,పరిశీలకుడు వెర వాసుదేవ మూర్తి,ఏఐసీసీ అసెంబ్లీ పరిశీలకులు రాజు జమకండీకర్ వస్తున్నారని తెలియజేశారు.

# మహిళలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కెసిఆర్..

**సీమంతం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.. అంగన్‌వాడి టీచర్లకు శుభవార్త త్వరలో పిఆర్‌సి**

**ధరూర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి బూరెడ్డిపల్లి సర్పంచ్ సమక్షంలో గర్భిణీ స్త్రీల సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 280 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసి కానుకలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు ఆసుపత్రిలో సరైన వైద్యం లేకపోవడంతో ఎంతో మంది మహిళలు గర్భంలోని పిండాన్ని కోల్పోయేవారు. మహిళలు కూడా గతంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో మహిళల కొరకు సీఎం కెసిఆర్ పెద్దపీట వేసి తెలంగాణ రాష్ట్రంలో ఏ మహిళ బాధపడరాదని బాలికలు చదువుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో విద్యార్థులకు భోజన సౌకర్యాలతో ఉచిత విద్యను అందజేయడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో ఇంగ్లీష్ బోధనతో ఉచిత బోధన విద్యను అందిస్తూ సంవత్సరానికి లక్ష 20 వేల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలోని మహిళలకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు అన్నిరంగాలలో రాణించడం జరుగుతుందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్లు కూడా ఆమోదం చేయడం జరిగిందని, మహిళల కోసం సీఎం కెసిఆర్ అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు, సర్పంచ్ పద్మమ్మ, ఎంపిటిసి శివలీల, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్‌రావు, అంగన్‌వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సీమంతం వేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



మహిళలకు సీమంతం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులైన మహిళలు పార్టీలో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దంపతులు**

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు01 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని ధరూర్, అల్లపాటు, నెట్టెంపాడు, నాగర్‌దొడ్డి, మార్లబీడు, కొత్తపాలెం గ్రామాలకు చెందిన వివిధ సంఘాల మహిళా నాయకులు రూతమ్మ, సరోజమ్మ భాగ్యమ్మ, పద్మమ్మ, ముద్దమ్మ, చందన, జమ్మ, లక్ష్మి, సరోజమ్మ, పద్మమ్మ, గోవిందమ్మ, అంజనమ్మ,అనిత, రోజా,ఆనందమ్మ, రూతమ్మ, శోభ, మాధవి, నిర్మల, శ్యామలమ్మలతో పాటు మరికొంత మంది నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకమైన పథకాలను తెచ్చిన కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చేందుకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే దంపతులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతిల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు పార్టీ కండువాలు వేసి వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సంగీత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మహిళలు

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎగిరిన 100 ఫీట్ల జాతీయ జెండా...

**కల్వకుర్తి, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 100 ఫీట్ల ఎత్తులో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు జాతీయ భావాన్ని పెంపొందించేందుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ భావాన్ని పెంపొందించి ప్రజల్లో చైతన్యం కల్పించి జాతీభద్రత కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు జాతీయ భావాన్ని పెంపొందించుకొని తమ పిల్లలకు జాతీ పట్ల గౌరవం పొందే విధంగా పెంచాలని, రానున్న రోజుల్లో నేటి బాలలే రేపటిపౌరులుగా తీర్చిదిద్దేందుకు జాతీయభావాన ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రితకుమార్, వైస్ ఛైర్మన్ షాహేద్, మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## గోళి పదవి ప్రమాణ స్వీకారం..

**కల్వకుర్తి, అక్టోబర్ 01 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పుడ్ కమిషన్ ఛైర్మన్‌గా గోళి శ్రీనివాస్‌రెడ్డి అమీర్‌పేట్‌లోని రాష్ట్ర పుడ్ కమిషన్ కార్యాలయంలో ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. పుడ్ కమిషన్ ఛైర్మన్ ఎన్నికకు సహకరిం చిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్,హరీష్‌రావుతోపాటు జిల్లా మంత్రులకు గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించడంతో పూర్తి స్థాయిలో న్యాయం చేసి రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం పుడ్ కమిషన్ కార్యాలయ అధికారులు గోళి శ్రీనివాస్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**శ్రీరంగాపురం మండలం,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన కోమరి ఈశ్వరమ్మ గత వారము అనారోగ్యముతో మరణించడం జరిగింది.ఆదివారం దశదిన కర్మకు హాజరైనా బిఆర్ఎస్ వనపర్తి నియోజకవర్గం ఎన్నికల సమన్వకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని ఓదార్చి ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుదని ధైర్యం చెప్పి మృతురాలి భర్త కృష్ణయ్యకు 14000/ రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి,సర్పంచ్ నిర్మల రాధా కృష్ణ,ఉపసర్పంచ్ చెంద్రాయుడు,బిఆర్ఎస్ నాయకులు గోవిందు, బోయ బిచన్న,దొడ్డి కిష్టన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత సేవ

**వీపనగండ్ల,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి సరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ,గ్రామసర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజ లు తమ ఇంటిని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని దీనివలన దోమలను అరికట్టవచ్చని తెలియజేశారు.స్వచ్ఛత వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని,ఎలాంటి వ్యాధులకు అవకాశం ఉండదని.అందుకే ప్రజలు విధిగా ప్రతి ఒక్కరూ పరిశు భ్రతను పాటించాలని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది.గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు మాంసం విక్రయ దుకాణాలు మూసి ఉంచాలి

**మల్దకల్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాల్లో అక్టోబర్ 2న మహాత్మాగాంధి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు అక్టోబర్ 2న అన్ని చికెన్, మాంసం దుకాణాలు, బెల్టు షాపులు మూసి ఉంచాలని లేని ఎడల ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని మల్దకల్ తహసిల్దార్ హరికృషన హెచ్చరించారు.

## టీడీపీ పార్టీకి ప్రజాధారణ...

**-ముమ్మరంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం -టీడీపీ ఇన్‌చార్జి మోపతయ్య**

**అచ్చంపేట, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**టీడీపీ పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తీసుకొని రావడానికి కార్యకర్తలు పనిచేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. ఆదివారం వంగూరు మండలంలోని ఉప్పల్‌పహడ్ గ్రామంలో టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ హయంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఉప్పల్‌పహడ్ గ్రామానికి చెందిన 30 మంది టీడీపీ పార్టీలో చేరి పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారు. పార్టీ పటిష్టతకు పాటు పడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పెబ్బేటి నిరంజన్, ఉప్పునుంతల మండల అధ్యక్షులు కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, ఎట్టయ్య, పర్వత్‌రెడ్డి, నిరంజన్, సుభాష్, నారాయణ, పాండురంగారెడ్డి, మల్లయ్య, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఛలో పాలమూరు..

**కెటిదొడ్డి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆదేశానుసారం గద్వాల మార్కెట్ మాజీ ఛైర్మన్ నందిన్నె ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో కెటిదొడ్డి మండల పరిధిలోని కెటిదొడ్డి, నందిన్నె, యర్సన్‌దొడ్డి, చింతకుంట, మైలగడ్డ,కొండాపురం గ్రామాల నుంచి బిజెపి కార్యకర్తలు ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్‌లోని ఐటిఐ కళాశాల మైదానంలో జరిగే పాలమూరు ప్రజా గర్జనకు ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సందర్భంగా వివిధ గ్రామాల నుంచి బిజెపి కార్యకర్తలు భారీ బహి రంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు హన్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, సర్పంచ్ భీమరా యుడు,యర్సన్‌దొడ్డి హనుమంతు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## ఆకాశవాణిలో మధుసూదనశర్మ ప్రసంగాలు..

**కొల్లాపూర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన కవి, రచయిత తెలుగుభాష ఉపాధ్యాయులు, తెలుగు భారతి సాహితి సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదనశర్మ ప్రసంగాలు ఆకాశవాణి హైదరాబాద్ ఏ కేంద్రం ద్వారా అక్టోబర్ నెల 3,10,17,4,31 తేదీలలో ఉదయం ఆరు గంటల పది నిమిషాలకు ప్రసంగాలు ప్రసారం అవుతాయని ఆయన తెలిపారు. ఈ నెల 3వ తేదీన నివృత్తి, 10వ తేదీన ఉత్తేజం, 17వ తేదీన స్ఫూర్తి, 24వ తేదీన విజయదశమి, 31వ తేదీన ప్రతిఫలం అనే అంశాలపై తన ప్రసంగాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాను ఇప్పటివరకు ఆకాశవాణి ద్వారా 30కి పైగా ప్రసంగాలు చేశానని, ఒక మారుమూల ప్రాంతానికి చెందిన తనకు ఈ విధంగా అవకాశాలు కల్పిస్తున్న ఆకాశవాణి అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



## మన గ్రామాన్ని, కాలనిలను పరిశుభ్రంగా నిలుపుదాం..

**-సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి**

**వెల్దండ,అక్టోబర్ 01 ప్రభాతవార్త:**స్వచ్ఛతహీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌లు స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీల్లో చీపుర్లతో రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతహీ సేవా పక్షోత ్సవాల్లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారానే అనారోగ్యం భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎపీఎం రాములునాయక్, పంచాయతీ కార్యదర్శి సునిత, వార్డు సభ్యులు నారాయణరెడ్డితో పాటు అంజయ్య, ప్రసాద్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సాధించుకున్న రాష్ట్రంలో సీఎం సమస్యలు పరిష్కరించకపోవడం బాధకరం...

**-బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి**

**వెల్దండ, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం ఎంతో బాధకరమని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెను ఆచారి సందర్శించి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అందరి సమస్యలు తీరుతాయని భావించి రాష్ట్రం సాధించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్బండ వర్గాలకు అన్యాయం చేశారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దింపుదామన్నారు. ఆశా వర్కర్లు తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. అదే విధంగా ఆశా వర్కర్లకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆచారికి అందించారు. కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, కుర్మిద్ద యాదగిరి, పరమేష్‌గౌడ్, సత్యనారాచారి, ఆశా వర్కర్లు మంగమ్మ, స్వప్న, బాలమణి, యాదమ్మ, పద్మ, అనిత, సంతోష, వసంత, భారతి, జయమ్మతో పాటు ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బాలానగర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1994,95 పూర్వపు విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పుడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయ బృందంతో పాటు అప్పుడు విద్యనభ్యసించిన విద్యార్థులందరూ కార్యక్రమానికి హాజరై తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు పూలాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడారు. అప్పటి చదువులకు ఇప్పటి చదువులకు తేడాను వివరించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు తరగతి గదిలో తీర్చిదిద్దుకుంటుందని, అందుకే దానికి అనుగుణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ప్రయోజకులుగా మారాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, అనురాధ,చెన్నకేశవులు,కిషన్‌నాయక్,సంగీత,ఉపాధ్యాయ బృందం, గోపాల్, వడ్ల ముత్యాలు, నర్సింలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మిలాద్ ఉన్‌నబి వేడుకల్లో పాల్గొన్న చిట్టెం అభిజయ్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** మిలాద్ ఉన్‌నబి పండగను పురస్కరించుకుని ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు నిర్వహించిన భారీ ర్యాలీలో టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మహిళలకు జ్యూస్ పాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాంమత స్థాపకుడు మహ్మద్ ప్రవక్త శాంతి, సహనానికి మరో రూపమన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. సుధాకర్, ఎండి గౌస్, కౌన్సిలర్ ఎండి సలీం, రాజిరెడ్డి, జలీల్, సమీర్, కోణంగేరి హన్మంతు, బోయ శరణప్ప, మాజీ కౌన్సిలర్ బోయరమేష్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, రహమాన్ చాంద్, యూసుఫ్ తాజ్, హసనుద్దీన్, బండి ఆనంద్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యం: మాజీ మంత్రి జూపల్లి

**చిన్నంబావి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** ప్రజలకు సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రగల్భాలు పలికే కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని జూపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. కెసిఆర్ ఆకాశాన్నంటే హామీలిచ్చి పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, ప్రజలు కెసిఆర్ మాయమాటలకు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీకి అవకాశమిచ్చి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. ఆడబిడ్డలకు గుదిబండగా మారిన గ్యాస్ సిలిండర్‌ను



కాంగ్రెస్ పార్టీ ఎజెండాను తెలియజేస్తున్న మాజీ మంత్రి జూపల్లి

మహాలక్ష్మి పథకం ద్వారా 500లకే ఇస్తుందని, రైతుభరోసా పథకంతో రైతులకు ఎకరానికి 15 వేలు కూలీ, కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వనుందని దానితోపాటు 2 లక్షల రైతు రుణమాఫీ చేయనుందని అన్నారు. విద్యనభ్యసించే వారికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందని ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా 5 లక్షల రూపాయలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని అన్నారు. ప్రజలు కెసిఆర్ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు వివరించారు. వెల్టూరు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను, గ్రామంలో సిసి రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు గతంలో తమరు అధికారంలో ఉన్ననాడు జరిగిన అభివృద్ధి తప్ప నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేసిందేమి లేదని ప్రజలు జూపల్లికి వివరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి ప్రధాన అనుచరులు నాయకులు పాల్గొన్నారు.

# అలంపూర్ బిఆర్ఎస్ టికెట్ మంద శ్రీనాథ్ కేటాయించాలి..

**ఇటిక్యాల,అక్టోబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎంపిగా ఉన్న రాష్ట్ర సాధన కోసం అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరి లోక్‌సభ, రాజ్యసభలో తెలంగాణ బిల్లు పాస్ చేసుకునేందుకు సీమాంధ్ర ఎంపిలతో పోరాటం చేశామని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే అబ్రహాం అభ్యర్థిని వ్యతిరేకిస్తున్నారని 2014 నుండి పార్టీని నమ్ముకుని పని చేస్తున్న మంద శ్రీనాథ్‌కు అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచించి కేటాయించాలని ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం పార్టీ అధిష్టానానికి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో విలేఖరుల సమావేశంలో అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి మంద శ్రీనాథ్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన మొదటిసారి అలంపూర్ నియోజకవర్గం నుండి మంద శ్రీనాథ్‌కు టికెట్ కేటాయించగా 39 వేలకు పైగా ఓట్లను సాధించారని గుర్తు చేశారు. కానీ 2018 ఎన్నికల్లో తనకు ఎంపి టికెట్ ఇవ్వలేదని అలాగే అలంపూర్ నియోకవర్గంలో ఎక్కడి నుండో వచ్చిన జై తెలంగాణ అనని వ్యక్తికి అలంపూర్ టిఆర్ఎస్ పార్టీ టికెట్ అయినా



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం

పార్టీ సూచన మేరకు ఆయన గెలుపు కోసం తాముపని చేశామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధనకోసం అప్పటి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీని వదిలేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి

### 2014 నుండి పార్టీకోసం పని చేస్తున్నాం

### అలంపూర్ ప్రజలు అభ్యర్థిని మార్చాలంటున్నారు

### ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం

లోక్‌సభలో తెలంగాణ బిల్లు పాస్ అవుతున్న సమయంలో గుండె ఆపరేషన్ చేయించుకుని నెలరోజులే అవుతున్నా సీమాంధ్ర ఎంపిలతో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేశానని ఆయన గుర్తు చేశారు. పార్టీని నమ్ముకుని ఉన్న మాకు టికెట్ ప్రకటించకపోవడం నాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం అలంపూర్ నియోజకవర్గంలో నాయకులు, ప్రజలు అభ్యర్థిని మార్చాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారని ప్రజల నిర్ణయం మేరకు ప్రస్తుత అభ్యర్థిని మార్చి నా కుమారుడు మంద శ్రీనాథ్‌కు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని బీఫాం ఇంకా ఇవ్వలేదు కనుక ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బషీర్ మియా,రామ్‌రెడ్డి,అంజి,బొట్టు వీరన్న, బజారన్న పాల్గొన్నారు.

# సర్వే ప్రకారం కాంగ్రెస్ టికెట్లు ఇవ్వాలి

**టిపిసిసి కార్యదర్శి చింతలపల్లి జగదీశ్వర్‌రావు**

**కొల్లాపూర్, అక్టోబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్వేలలో వచ్చిన నివేదికల ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల టికెట్లు కేటాయించాలని టిపిసిసి కార్యదర్శి చింతలపల్లి జగదీశ్వర్‌రావు అన్నారు. ఆదివారం కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వేల ప్రకారం టికెట్ కేటాయించాలని అధిష్టానానికి విన్నవించుకున్నానని తనకు పూర్తి ప్రజాదరణ బలం ఉందని, గడిచిన నాలుగు సంవత్సరాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి అహర్నిశలుగా పని చేవానని 25 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజాసేవ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన పోరు భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం జరిగిం దని, అదేవిధంగా రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రకు వేలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించి భారత్ జోడోయాత్ర ను విజయవంతం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధి విజయభేరి సభకు వేలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి రాష్ట్రంలో రెండవ స్థానంలో కొల్లాపూర్ నియోజకవర్గానికి 52 వేల పైచిలుకు సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కృషిచేసి కాంగ్రెస్ పార్టీని ప్రజలకు దగ్గర చేయడం జరిగిం దన్నారు. తనకు టికెట్టు రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి కొల్లాపూర్ అభ్యర్థిగా గెలుపొందిన తర్వాత తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌రావు

## ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం..

**కొల్లాపూర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో శ్రీవాణి విద్యానిలయం పాఠశాలలో వృద్ధుల దినోత్సవాన్ని ఇందిరాగాంధి అభిమాన సంఘం కొల్లాపూర్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ సమాజానికి, దేశానికి సేవలందించిన సీనియర్ సిటిజన్‌లు ఎందరో ఉన్నారని,యవ్వనంలో వారిసేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని స్వతంత్ర సమరయోదులుగా, రక్షణ వ్యవస్థలో, వ్యవసాయ రంగంలో, రాజకీయ రంగంలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తూ సమాజానికి సేవ చేశారని అందుకే వారిని ప్రత్యేకంగా గౌరవించాలని ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రంగినేని జగదీశ్వరుడు పేర్కొన్నారు. నేటి యువత సమాజంలో ఉన్న సీనియర్ సిటిజన్‌లను గౌరవిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని వృద్ధుల మేధా సంపత్తిని వారి అనుభవాలను సమాజ అభివృద్ధికి కొలమానంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల వినయ విధేయతలు ప్రదర్శించి వారి వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మధుసూదన్‌రావు, జమీల్ అహ్మద్‌ఖాన్, వెంకటస్వామి, శ్రీధర్, అన్వర్, జావిద్‌ఖాన్, చంద్రమ్మ పాల్గొన్నారు.



వృద్ధులను సన్మానిస్తున్న రంగినేని జగదీశ్వరుడు

## మహిళల హక్కుల కోసం సంఘటితం కావాలి

**వనపర్తి క్రైం,అక్టోబర్ 1,ప్రభాతవార్త:**మహిళల హక్కులు, దారుణాలపై పోరాటానికి గ్రామాల్లో సంఘాలను ఏర్పాటు చేసుకొని మహిళలు సంఘటితంగా పోరాడానికి భారత మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు,కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వనపర్తిలో అక్టోబర్ 5న భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు దక్కటం లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళల ఓట్ల కోసమే తెచ్చారన్నారని విమర్శించారు.చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.52శాతం ఉన్న బీసీమహిళలకు 33శాతం మహిళరిజర్వేషన్ బిల్లులో రిజర్వేషన్‌లేకపోవడం దారుణమన్నారు.బీసీమహిళలు చట్టసభలకుపోయే పరిస్థితి లేదన్నారు.ఈ మహిళా రిజర్వేషన్‌బిల్లు వల్ల సంపన్న కుటుంబాల నుంచి ఇప్పుడు ఉన్న ఎంపీ,ఎమ్మెల్యేలకుటుంబాల మహిళలే ఎంపీలు ఎమ్మెల్యేలు అవుతారన్నారు.పేదమహిళలకు ఉపయోగం లేదన్నారు.ఓబిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అక్టోబర్ 5న జరిగే జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సృజన ముఖ్య అతిథిగా పాల్గొంటారని పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్ర కుర్మయ్య,మండల కమిటీ సభ్యుడు పెద్ద హనుమంతు,చిన్న హనుమంతు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కళావతమ్మ

## డీకే శివ కుమారును కలసిన చిన్నారెడ్డి

**వనపర్తి క్రైం,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ బెంగళూరులోని ఆయన నివాసంలో ఆదివారం మాజీ మంత్రి.ఏఐసీసీ కార్యదర్శి,టిపిసిసి క్రమశిక్ష కమిటీ ఛైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలని డీకే శివకుమార్ కోరినట్లు సమాచారం.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని దిమా వ్యక్తం చేశారు.



## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**వెల్దండ, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**మండల పరిధిలోని మర్రిగుంతతాండ గ్రామ పంచాయతీలోని చిన్యతండాకు చెందిన కిషన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5వేలు సమకూర్చి బాధితుడికి సురేష్‌రెడ్డి, చందన్‌లు అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, రమేష్, లచ్చి, దేవీ, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల



**అడ్డాకుల,అక్టోబరు 01 ప్రభాతవార్త :** మండలంలోని పొన్నకల్ గ్రామంలో సిడిపి నిధుల ద్వారా మంజూరైన 12.5 లక్షలతో నిర్మించిన మైనార్టీ కామన్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం శివాలయం దగ్గర సిడిపి నిధుల నుండి మంజూరైన 9 లక్షలతో నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల హైస్కూల్‌లో సోలార్ ఆన్ గ్రిడ్‌ను ప్రారంభించారు. పొన్నకల్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం దుబ్బపల్లికి రాచాల రోడ్డు నుండి దుబ్బపల్లి గ్రామంలోకి 63 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యేఆల. మండల ఎంపిపి దోనూరు నాగార్జునరెడ్డి, జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రాధిక, స్థానిక గ్రామ సర్పంచ్ కల్పన, విజయ్‌కుమార్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహిమూదా, మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జాజాల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి రంగన్నగౌడ్, కదిరి శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ అధికారులు, మైనార్టీ కమిటి సోదరులు సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, మహేష్ యాదవ్, బొడ్డు రమేష్, పొన్నకల్ గ్రామ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మపరిరక్షణకై నడుం బిగిద్దాం..

### హిందూ ధర్మాన్ని ఆచరిద్దాం.. శక్తి జాగరణ యాత్ర బైక్‌ర్యాలీ

**చిన్నచింతకుంట,అక్టోబరు 01 ప్రభాతవార్త :** హిందూధర్మ పరిరక్షణకై యువత నడుం బిగించాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ సహ కార్యదర్శి సత్యంజీ పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్త పిలుపులోభాగంగా ఆదివారం మండల కేంద్రంలో శక్తి జాగరణ యాత్రలో భాగంగా భారీగే యువకుల బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం విక్టరీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించినప్పుడే ఆ ధర్మాన్ని రక్షించిన వారవుతారన్నారు. చిన్నతనం నుండి మన ధర్మాన్ని ఆచరిస్తే మంచి ప్రవర్తనతో బాలలు ఎదుగుతారన్నారు. హిందూ ధర్మాన్ని మనమే ఆచరించినప్పుడు ఆ ధర్మాన్ని ఎలా రక్షిస్తామని ఆయన ప్రశ్నించారు. నేటి యువత హిందూ ధర్మాన్ని ఆచరించడం మరచి చెడు మార్గంలో పయనిస్తున్నారని దీని కారణంగా హిందూ ధర్మానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ఇతర దేశాల్లో హిందూ మతాన్ని ఆచరించేందుకు ముందుకు వస్తుంటే మనదేశంలో మాత్రం హిందూ ధర్మాన్ని ఆచరించే వారి సంఖ్య తగ్గుతుండడం బాధ కలుగుతుందన్నారు. స్వదేశీ నినాదంతో యువత ప్రజలను జాగృతం చేయాలని ఆయన కోరారు. రోజుకు గుడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనధర్మంపై మక్కువ కలుగుతుందన్నారు. మన



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటి నుంచి మన సంస్కృతి పారాయణం జరగాలన్నారు. పూర్వం మన సనాతన ధర్మం ద్వారా మార్గదర్శకం జరిగేదన్నారు. అనంతరం హనుమాన్ చాలీసా సామూహిక పఠనం చేశారు. ముఖ్య వక్తలు హిందూ ధర్మంపై అవగాహన కల్పించారు. భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాలను పంపిణీ చేశారు.ఆయా ఆధ్యాత్మిక



మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

రంగంలో ఉన్న వారికి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, జిల్లా నాయకులు రాచాల జనార్ధన్, లక్ష్మీనారాయణ, నిర్వాహకులు శ్రీనివాస్‌యాదవ్, మండల విహెచ్‌పి నాయకులు శివయ్య, రమేష్, నరెందర్‌జీ పాల్గొన్నారు.

70 ఏళ్లలో తాగునీళ్లే ఇవ్వలే..9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో..

## ప్రతి ఇంటికి మంచినీళ్లు..!

మొదటి పేజీ తరువాయి భాగం..


లర్నింగ్ లైసెన్స్ ధృవపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. కుచ్చర్‌కల్ ఆరోగ్య ఉపకేంద్రం, ఎస్సీ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లప్రారంభం గతంలో పల్లెలను ఎవరు పట్టించుకోలేదని, తెలంగాణ వచ్చాక గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రాజాపూర్ మండలం కుచ్చర్‌కల్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌తో పాటు, ఎస్సీ,ముదిరాజ్ కమ్యూనిటి హాళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదన్నారు. సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో రూపొందించిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి,సంగీత నాటక అకాడమి మాజీఛైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మిరవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి బిఆర్ఎస్ యువ చించోడు అభిమన్యురెడ్డి, ముడా డైరెక్టర్లు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, ఇమ్ము, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, దేశవాళీ సతీష్, సుంకసారి రమేష్, నాయకులు మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ పిట్టల మురళి, నాగిరెడ్డి, పాలాది రామ్మోహన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాంపై దాడిని ఖండించండి

మద్దతు తెలిపిన పలు కార్మిక సంఘాల నాయకులు


దాడిలో గాయపడ్డ సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాంను పరామర్శిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో జరిగిన అంగన్‌వాడిల సమ్మె, రాస్తారోకోలో పాల్గొన్న మహిళలపై దాడి చేసి సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాంపై విచక్షణ రహితంగా చేసిన దాడిని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి, జిల్లా నాయకులు గోపాల్‌లు ఖండించారు. 21 రోజులుగా అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న సమ్మెలో పోలీసులు అత్యుత్సాహం చూపించి మహిళలని చూడకుండా బూతు మాటలు తిడుతూ దాడిని పూనుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జోషి, అశోక్, దస్తప్ప, నరహరి, శివకుమార్, వెంకటయ్య, పవన్, రవి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే..



గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 1989,90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై పూర్వ విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. స్నేహం విలువలు గూర్చి చెప్పని వారు చాలా అరుదని స్నేహమేరా జీవితం అన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎవరైనా కానీ స్నేహితులతో చెప్పుకున్నంత ఆత్మ విశ్వాసాలను మరెవరితో చెప్పుకోలేరని స్నేహం అంటే ఒక గొప్ప ఆత్మీయత అన్నారు. పూర్వ విద్యార్థి అయిన డి. మోహన్‌బాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనందున వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి.అరవింద్,కురుమూర్తి, శేఖర్‌రెడ్డి, కారంపొడి శ్రీనివాస్, భీమేష్, రవికుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల గురువు అయిన రాఘవేంద్రరావును పూర్వ విద్యార్థులను సన్మానించారు.

## జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకై టియూడబ్ల్యూజే పోరాటం

**వనపర్తి క్రైం,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని,అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లతో పాటు జర్నలిస్టుల సమస్యల ను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గుండ్రతి మధు గౌడ్ ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు.గాంధీ జయంతి రోజైన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్ర మాన్ని జిల్లా కేంద్రంలో పాటు ఆయా మండ లాల్లో జర్నలిస్టులు విజయవంతం చేయాలన్నా రు.న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు జర్నలిస్టులు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఆందోళన అనంతరం జిల్లా కలెక్టర్,ఆయా మండలాల తహసీల్దార్ లకు వినతిపత్రం సమర్పించాలని సూచించారు.

## కొల్లాపూర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

మాజీ మంత్రి జూపల్లి



**కొల్లాపూర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాల ఎజెండాతో గ్రామ, గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్తున్నామని వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించడం ఖాయమని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి అసెంబ్లీ పరిశీలకులు వాసుదేవ్‌మూర్తి, రాజు, జమాఖండికర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి మహిళకు ప్రతినెల 2500ల ఆర్థిక సహాయం రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌లు అందజేస్తామని తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిద్దామంటూ ప్రజలను కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నడిగడ్డ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

150 మంది కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కెటిదొడ్డి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని కుచినెర్ల, చింతకుంట గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బిజెపి పార్టీల నాయకులు దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలో నెట్టెంపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ల నిర్మాణంతో కొంతమేరకు అభివృద్ధి జరిగిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై అభివృద్ధి చేస్తుందనే నమ్మకంతోనే వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజాబలంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అసెంబ్లీకి అధిక మెజార్టీతో పంపాలని సరితమ్మ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, మహానందిరెడ్డి, తిమ్మారెడ్డి, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ సురేష్, గుంతబాయి శ్రీను, చింతలకుంట జనార్ధన్, శేషాద్రి, తిరుపతి ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత ..!!



**భూత్పూర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రు.3లక్షల చెక్కును అన్నాసాగర్ గ్రామానికి చెందిన గొడుగు నారాయణ కుటుంబ సభ్యులకు ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో సాగునీళ్లు..

అన్ని వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి


అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీకి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,అక్టోబరు 01 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా త్వరలోనే సాగునీరందించడం జరుగుతుందని, మొదటి విడతలో కాలువల ద్వారా ప్రతి గ్రామంలోని చెరువులను నింపి రైతులకు సాగునీరు అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లి, కానుగుబండ తండా, ఉబ్బరితండా, పలుగుతండా, రాజీవ్ నగర్ తండాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. మోదీపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లవల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై ఎల్ఈడి లైటింగ్‌ను ప్రారంభించారు. అక్కడే స్టేజీ వద్ద నిర్మించిన నూతన బస్టాండ్‌ను ప్రారంభించారు. అభంగపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలమూరు రంగారెడ్డిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందన్నారు. కొద్ది రోజుల్లోనే కాలువల నిర్మాణం సైతం ప్రారంభం అవుతుందన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడాలేని అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం చేయడం జరుగుతుందన్నారు. నారాయణపేట కొత్త జిల్లా ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోనే నారాయణపేటకు బ్రాండ్ ఏర్పడడం జరిగిందన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా నియోజకవర్గంలో మరోసారి తనకు అవకాశాన్ని ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళభీంరెడ్డి, జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణయ్య, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మల్లయ్య, ఎంపిడిఓ జయరాం, తహసిల్దార్ భరత్‌గౌడ్, సర్పంచ్‌లు మోదీపూర్ స్వప్న రవి, శాంతి హరిసింగ్, కవిత, రఘునాథ్, విజయశ్రీ, ఆంజనేయులు, మాధవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో కంగుతిన్న కార్... పలుచబడుతున్న బీఆర్ఎస్..!

మొదటి పేజీ తరువాయి భాగం..


సీఎం కేసీఆర్‌కు పంపిన రాజీనామా లేఖలు

కసిరెడ్డి నారాయణరెడ్డి పోటీ చేయాలని భావించినప్పటికి అది సాధ్యం కాలేదు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధిష్ఠానం నారాయణరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చి 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎమ్మెల్సీకి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కసిరెడ్డి నారాయణరెడ్డి భావించిన ఆయనకు నిరాశ ఎదురైంది. దీంతో నా రాయణరెడ్డి అధిష్ఠానంపై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే పుకార్లు రావడంతో జిల్లా మంత్రులు శ్రీనివాస్‌గౌ డ్, నిరంజన్‌రెడ్డిలతో పాటు మరికొంత మంది క సిరెడ్డి నారాయణరెడ్డితో బుజ్జగింపులు చేసినప్పటికి ఫలితం దక్కలేదు. దీంతో మంత్రి కేటీఆర్ నేరుగా ఎమ్మెల్సీని పిలిపించుకొని పార్టీ మార్పుపై మాట్లాడారు. నియోజకవర్గంలో తనకు తన వర్గీయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఒంటెద్దు పోకడతో తమ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలను విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం దక్కకుండా చేస్తూ నానా హింసలకు గురి చేస్తుండటంతో నియోజకవర్గంలో ఉన్న తమ అనుచరులు పార్టీ మారాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆయన కేటీఆర్‌కు వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే తప్ప బీఆర్ఎస్‌లో కొనసాగే ఆలోచన లేదని తేల్చి చెప్పారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని తన వర్గీయులతో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమావేశం నిర్వహించి పార్టీ మార్పుపై నిర్ణయం తీసుకొని ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తూ లేఖను సీఎంకు పంపించారు.

**ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడకు విసుగు చెంది పార్టీ మార్పు....**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘ పోరాటం చేస్తూ ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పల్లె పల్లెన తెలంగాణ నినాదాన్ని వినిపిస్తూ ముందుకు సాగిన జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌కు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఒంటెద్దు పోకడ నిర్వహిస్తూ తమ అనుచరులను ఇబ్బందులకు గురి చేస్తుండటంతో విసుగు చెందిన జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ రాజీనామాకు సిద్ధమయ్యారు. ఉద్యమ సమయంలో జైపాల్ యాదవ్ టీడీపీ పార్టీలో కొనసాగుతూ ఉద్యమకారులపై దాడులు చేయించి కేసులు పెట్టించిన ఉద్యమ ద్రోహికి బీఆర్ఎస్ అధిష్ఠానం పట్టం కట్టడంతో జీర్ణించుకోలేని ఉద్యమకారులు ఆగ్రహావేశాలకు గురై పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లో ఠాకూర్ బాలాజీసింగ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి ఉద్యమ ద్రోహులకు ఎమ్మెల్యే టికెట్లను అప్పగించి పాలన కొనసాగించడంతో ఉద్యమకారుల్లో నిరుత్సాహం ఏర్పడింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఠాకూర్ బాలాజీసింగ్‌కు జెడ్పీవైస్ చైర్మన్ పదవితో సరిపెడుతూ ఎలాంటి అవకాశాలు కల్పించకపోవడంతో ఎన్ని రోజులు ఉన్న బీఆర్ఎస్‌పార్టీలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు తప్ప ద్రోహులకే పట్టం కడుతుందని గ్రహించి శనివారం ఆదిభట్లలోని తన నివాసంలో నియోజకవర్గంలోని తన కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ మార్పుపై నిర్ణయం తీసుకొని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తూ సీఎం కేసీఆర్‌కు లేఖను అందించారు.

**రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీ, జెడ్పీ వైస్ చైర్మన్‌ల భేటి...**

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌లు తమ రాజీనామా లేఖలను సీఎం కేసీఆర్‌కు పంపించి జూబ్లీహిల్స్‌లోని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో భేటి అయ్యారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధీ రుణం తీర్చుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీనిఅఖండ మెజార్టీతో గెలిపించి రా ష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కసరత్తులు ప్రస్తుతున్నారు.కల్వకుర్తినియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీఅభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలు స్తోంది. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి అసెంబ్లీ టికెట్, బాలాజీసింగ్‌కు కీలక బా ధ్యతలు అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# మన ఊరు మనబడి కార్యక్రమం ప్రారంభోత్సవం..

నూతన చెక్‌డ్యాంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆల


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**అడ్డాకుల,అక్టోబరు 01 ప్రభాతవార్త :** రాచాల గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాంతశాల రెండు కోట్ల నిధులతో మన ఊరు మనబడి కార్యక్రమంలో నూతన భవనం త్రాగునీరు ప్రహరీగోడ భోజన శాల విద్యుదీకరణ ప్రారంభోత్స వం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే అనంతరం రాచాల గ్రామ పెద్దవాగుపై 6.67 కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రాచాల గ్రామానికి చెందిన 28 మంది లబ్దిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పదిమంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి 60 వేల రూపాయలు, కందూరు గ్రామానికి చెందిన అంజమ్మకు 60 వేలు,భాగ్యమ్మకు 16 వేలు, తిమ్మయిపల్లి తండాకు చెందిన చంద్రుకు రూ. 26 వేలు, గుడిబండ గ్రామానికి చెందిన అనూషకు 60 వేలు,బాలకృష్ణకు రూ. 50 వేలు, మునగాల్‌చేడ్ గ్రామానికి చెందిన వెంకటయ్య ఒక లక్ష 50 వేలు, ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన రామ్‌రెడ్డికి 14 వేలు, అడ్డాకుల గ్రామానికి చెందిన బాలస్వామికి రూ. 20 వేలు, పదిమంది లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి నాగార్జునరెడ్డి, స్థానిక సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ చక్రధర్‌రెడ్డి, సర్పంచ్ సంఘం అధ్యక్షులు జయన్నగౌడ్, సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి,మండల యూత్ ప్రెసిడెంట్ ఎల్సరి బాలరాజు, మాజీ జడ్పీ కో ఆప్షన్ మహ్మద్ మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి రాధిక ఎంపిడిఓ మంజుల, ఎంపిఓ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీజేపీనుంచి బీఆర్ఎస్‌లో చేరికలు..!!



అన్నాసాగర్‌లో పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల


బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**భూత్పూర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భూత్పూర్ మండ లం అన్నాసాగర్‌లో కొత్తకోట మండలం పాలెంకు చెందిన దాదాపు 100 మంది బీజేపీ కార్యకర్తలు ఆదివానం బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్‌లో చేరినవారిలో కొత్తకోట బీజేపీ మండల కార్యదర్శి,శక్తికేంద్రం అధ్యక్షుడు పెద్ది సత్యనారాయణతో పాటు సీ రాములు,బెల్లం అంజి,సంద కుర్మన్న, అశోర్ గర్,శేఖర్ మాస్టర్,విజయ్,అంజనేయు లు,శ్రీను,కరుణాకర్‌తో పాటు మరో వంద మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షింపబడి,సీఎం కేసీఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమని నమ్మి అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు. పాత,కొత్త అని తేడా లేకుండా అందరూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు పలకాలని,అభివృద్ధిలో భాగంగా పార్టీ పటిష్టతకు పాటుపడినట్లు బీజేపీ నుంచి కొత్తగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలకు సూచించినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట పార్టీ సీనియర్ నాయకులు వామన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 83 రెవెన్యూ భూమే..!

## 2019లో అటవి భూమిగా మార్చారు

### రాయవరం గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ బృందం


రాయవరం భూముల సమస్యలపై మాట్లాడుతున్న ప్రొ॥ గడ్డం లక్ష్మణ్

**లింగాల,అక్టోబరు 01 ప్రభాతవార్త :** సర్వే నంబర్ 83లో 1398 ఎకరాల భూమిని చాలా ఏళ్లుగా రెవెన్యూ భూమిగా కొనసాగుతుండగా సుమారు 200ల మంది రైతులు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని సర్వే నంబర్ 83ను రెవెన్యూ భూమిగా ప్రకటించి రైతులకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొ॥ గడ్డం లక్ష్మణ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి జక్కా బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర పౌరహక్కుల సంఘం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నిజనిర్ధారణ కమిటీల సభ్యుల బృందం రాయవరం గ్రామ శివారులోని భూ క్షేత్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం పంపిణీ చేసిన పోడు భూముల పంపిణీలో రాయవరం గ్రామంలో సాగులేని వారికి పట్టాలివ్వడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, రైతుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది వాపోయారు. ఈ భూమిని ప్రభుత్వం 2019లో అడవి భూమిగా మార్చారని గుర్తు చేశారు. అటవి చట్టం ప్రకారం బేరీజు వేసిన కూడా గిరిజనేతరులు 75 సంవత్సరాలకు పైగా సాగులో ఉన్నారని, పైగా గిరిజనులకు కూడా అందరికి పట్టాలివ్వలేదని అన్నారు. సర్వే నంబర్ 80,81,82,84,85,86,87 సర్వే నంబర్లు రెవెన్యూ భూములు కాగా ఒక్క సర్వే నంబర్ మాత్రమే అటవి భూమి ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇన్నేళ్లుగా లేనిది ఇప్పుడు అటవి భూమిగా ఎలా మారిందన్నారు. 83 సర్వే నంబర్‌లో పచ్చటి పొలాలు ఉన్నాయని, రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయని దానిచుట్టు ఏడాదంతా పారుతున్న వాగు ఉందని రైతులు మోటార్లు వేసుకుని పైప్‌లైన్‌ల ద్వారా రెండు పంటు పండిస్తూ మూడు గ్రామాలకు చెందిన రైతులు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేస్తూ సర్వే నం. 83ను రెవెన్యూ భూమిగా ప్రకటించి రైతులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యురాలు రహిల్, మాజీ సర్పంచ్ మల్లయ్య, రైతులు యాదయ్య, నరసింహ, పెంటయ్య, నరసింహారెడ్డి, సలేశ్వరం పాల్గొన్నారు.

## ప్రధాని వస్తాడు పోతాడు కాని చేసేదేమి ఉండదు..

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రయత్నిస్తున్నారని అన్నారు. మత కలహాల పేరిట లబ్ది పొందేలా చూడడమే వారి ధ్యేయమని విమర్శించారు. కులం మతం ముఖ్యం కాదని ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ప్రజలందరిని సమాన దృష్టితో చూసే సెక్యులర్ ప్రభుత్వం తమదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటి సభ్యుడు అన్వర్‌పాషా, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవింద్రాథ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, నవకాంత్, కౌన్సిలర్ అంజాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**కొల్లాపూర్,అక్టోబరు 01 ప్రభాతవార్త :** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు శేఖర్ నాయుడు సోదరి దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై సోదరి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బస్ డిపోలో కొల్లాపూర్ రైతు సంఘం అధ్యక్షులు పెద్దస్వామిరెడ్డి మాతృమూర్తి బొజ్జమ్మ దశదినక్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఒకగంట పరిశుభ్రతలో భాగంగా శ్రమదానం



**ఉండవెల్లి,అక్టోబరు01ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో ఆదివారం ఒకగంట పరిశుభ్రత కార్యక్ర మంలో భాగంగా శ్రమదాన కార్యక్రమం సర్పంచ్ శేషన్‌గౌడ్ ఆధ్వ ర్యంలో జమ్ములమ్మ దేవస్థాన ప్రాంగణం వద్ద నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మహిళా సంఘాల సిసి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలీషా, వార్డు మెంబర్లు పెద్దనరసింహా, మాల మద్దిలేటి, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు, మహిళలు, బుక్ కీపర్ రామాంజనమ్మ పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఆశాల నిరవధిక సమ్మె



**ఉండవల్లి,అక్టోబరు 01 ప్రభాతవార్త :** పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలు పారితోషికం రూ. 18 వేలు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలి.మండల కేంద్రంలో నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె నాయుమ్ మాట్లాడుతూ 2021జులై నుండి డిసెంబర్‌వరకు పిఆర్‌సి ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. సెప్టెంబరు 25వ తేదీ నుం డి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు.వారి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారు.ప్రతినిత్యం అధికధరలు పెరుగుతుండడం వలన వారి కుటుంబాలు గడవక రోడ్డున పడే పరిస్థితులు రావడం వలన ప్రభుత్వం పెరిగే ధరలకనుగుణంగా ఫిక్స్ వేతనం అమలు చేయకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో సమ్మెచే స్తున్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్లు పద్మావతి, అమలమ్మ, మదనమ్మ,వరలక్ష్మి,బీసమ్మ,అనంతమ్మ,రేణుక, లలిత, పుష్పావతి, జ్యోతి, భాగ్యమ్మ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.